
పతంజలి తలపులు

# పతంజలి తలపులు

సాహితీమిత్రులు
విజయవాడ.

సాహితీమిత్రులు

విజయవాడ.

ప్రచురణ


***Patanjali Talapulu***

*2011, March 13*

*Published by : Visweswara Rao,*
*Sahiti Mitrulu, # 28-10-26/1, Arundelpet, Vijayawada - 520 002,*

*Cell : 9490634849*

*Available at Navodaya Publishers, Vijayawada - 2*

*Navodaya Book House, Kachiguda, Hyderabad*

*All branches of Visalandhra Book House*

*and Prajasakti Book House*

*e book : www.kinige.com*

*Cover Concept & Design :* ***Ramana Geevi***

*Cover Design : Giridhar*

***₹ 125 /-   $ 12***

*Death is not the greatest loss in life.*
*The gratest loss is what dies inside us*
*while we live...*

... యీా కనాకష్టపు  నికృష్ట మానవ ప్రపంచం నుంచి
పతంజలి మరణాన్ని
హృదయపూర్వకంగా...
సంతోషంగా... స్వాగతిస్తున్నాను...

\- డాక్టర్ లెనిన్ ధనిశెట్టి

## పతంజలి తలపుల పేజీలు ఇలా....


| | | |
|---|---|---|
| గాంధీ | 6 | విశ్వేశ్వరరావు |
| డాడీ... | 9 | శాంతి, నీలు, షాలు |
| మిస్ యు డాడీ | 10 | షాలిని |
| ఓన్లీ పతంజలి | 14 | మోహన్ |
| ధార్మికాగ్రహం | 18 | 'మో' |
| కృతజ్ఞతలు, పతంజలిగారూ! | 24 | కె. శ్రీనివాస్ |
| నా విస్తరాకు | 26 | నాయుడు గారు |
| శ్మశానంలో పుష్ప వికసనం | 41 | అంబటి సురేంద్రరాజు |
| 'చూపున్న మాట' పతంజలి | 44 | శివారెడ్డి |
| పతంజలి : ఒక జ్ఞాపక నిరుత్తర వ్యాఖ్య | 48 | దేవిప్రియ |
| వీడురా మనవాడు, మొనగాడు... | 52 | శివాజీ |
| పతంజలి గురించి పతంజలి | 53 | తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి |
| తెలిసిన సంగతే! | 56 | మందలపర్తి కిషోర్ |
| మనసు వెన్నపూస... మాట తేనె చినుకు... రచన చురకత్తి | 58 | లక్ష్మణ్ |
| జ్ఞాపక సుధలు.... | 59 | లక్ష్మణ్ |
| మా గురువుగారి గురువు | 62 | మహమ్మద్ ఖదీర్‌బాబు |
| వచన రచనలో ఉత్తుంగ కెరటం... పతంజలి | 63 | ప్రొ. చందు సుబ్బారావు |
| దొంగ మాట చెప్పి దొంగలా పారిపోయాడు | 66 | అన్వర్ |
| విషాద హాస్య బీభత్సం పతంజలి సాహిత్యం | 67 | పగడాల నాగేందర్ |
| ...నేనెవరు? మీరెవరు? | 71 | మాధవ్ శింగరాజు |
| రచనల్లో, పత్రికల్లో హంసలా పతంజలి | 75 | పురాణం శ్రీనివాస శాస్త్రి |
| మహారచయిత - జరామరణాలు | 78 | నరేష్ నున్నా |
| ద గ్రేట్ డిక్టేటర్.... | 82 | శంకర్ |
| కలమే కాదూ, గుణమూ గొప్పదే! | 85 | టి. వేదాంతసూరి |
| నేర్చుకోదగిన పాఠాలు | 87 | డాక్టర్ గోవిందరాజు చక్రధర్ |
| చిరస్మరణీయుడు | 90 | కొమ్మినేని శ్రీనివాసరావు |
| కె.ఎన్.వై. పతంజలి | 92 | అఫ్సర్ |
| పతంజలికి స్మృత్యంజలి | 93 | సీరపాణి |
| వ్యంగ్యానికి చిరునామా... | 95 | వీవీఎన్ శ్రీనివాస్ |
| పతంజలి గారికి భాష్పాంజలి | 96 | ధర్మపూడి విద్యాసాగర్. |
| పతంజలికి అంజలి | 97 | యామిజాల జగదీశ్ |
| ఏమనేవార్సార్ ! | 99 | పున్నా కృష్ణమూర్తి. |
| పతంజలి జ్ఞాపకాలు | 101 | అదృష్టదీపక్ |
| చూపునిచ్చే పాట ! | 103 | తెలిదేవర భానుమూర్తి |
| పతంజలి పెన్ను | 106 | డాక్టర్ ఎన్. గోపి. |
| వాగ్విశ్రాంతి | 108 | ఎం.ఎస్.నాయుడు |
| ప'తంజలి' | 109 | యలమర్తి అనూరాధ |
| అంజలీ... ఓ...పతంజలీ.... | 110 | పోరండ్ల శ్రీనివాస్ |

నీ జ్ఞాపకాల పుష్పాలు 112 మేడిచర్ల సూర్యప్రకాశరావు
వెంటాడే వాక్యం 113 అరసవిల్లి కృష్ణ
పతంజలి అక్షర పతంగం 114 వి. సుర్యారావు
మానని గాయం ! 116 మొహమ్మద్ ఖాన్
దటీజ్ పతంజలి!! 121 యం.జి. ఇక్బాల్
సులోచనాలోచనాలు 122 డి. సూర్యనారాయణ రాజు
పతంజలి, ది గ్రేట్.... 125 జనజ్వాల
వాడొక్కడే... 126 ప్రకాష్
పతంజలీ నిన్ను దలంచి...! 127 ఎస్. రఘు
ప్రణమామ్యహమ్ 129 సుజాత పట్వారీ
మరణానందాలకు వారసత్వం వద్దు 131 పాబ్లోనెరూడా
ఆయనకు సాటి ఆయనే 133 కె.వి.యస్.వర్మ
పతంజలి వాక్యం ప్రాణంతోనే వుంది! 135 సతీష్ చందర్
విషాద హాస్య బీభత్సం పతంజలి సాహిత్యం 137 పగడాల నాగేందర్
వ్యంగ్య భాష్యకారుడు పతంజలి 142 సిహెచ్. శ్రీనివాసరావు
పతంజలి రచనలు 144 నీరజ జవ్వాజి
పాటగా మారిన చూపు 149 జి.ఆర్. మహర్షి
పతంజలి ప్రస్థాన ప్రారంభం 152 టి. షణ్ముఖరావు
వెంటాడుతున్న ఊదుగపూత పరిమళం 155 గొరుసు జగదీశ్వరరెడ్డి
మూడు కాలాలకూ వెలిగే మూడు లాంతర్లు 159 అట్టాడ అప్పల్నాయుడు
సంచలన భాష్యకారుడు 162 దాట్ల దేవదానం రాజు
పతంజలి... ప్యారిస్ కార్నర్... నేను !! 164 పంతుల జోగారావు
నేనెరిగిన పతంజలి 169 కె.రఘుపతి
'పతంజలి బావకు కన్నీటి కైమోడ్పు 171 పెన్మెత్స సూరిబాబు
నీతితప్పిన లోకంపై నిప్పుల కొరడా పతంజలి 174 మిత్రసాహితి
స్మృతుల లోగిళ్ళు 177 నీరజ జవ్వాజి
ధిక్కారం... ఆ అక్షరాలకు అలంకారం 183 కే.వీ.
పతంజలి వర్సెస్ ఏక్యూఖాన్ 185 పి. మోహన్
వెంటాడే కథలు 189 సీతారాం
నమస్కారం 197 హెచ్చార్కె
యోధుడికి మరణం లేదు 200 నందిగం కృష్ణారావు
పతంజలి విలక్షణత 202 మంతెన కృష్ణంరాజు
లాంగ్‌లివ్ పతంజలి 206 మోహన్
జామి వెళ్ళక్కర్లేదు ! 209 చింతకింది శ్రీనివాసరావు
హిజ్ మాస్టర్స్ వాయిస్ 214 మునికిష్ణ
పతంజలి కన్నుమూత 237
కె.ఎన్.వై. పతంజలి సంతాప సభ 239
చూపున్న పాట ప్రయాణం.... 241
పతంజలి రచనలు... 242

# గాంధీ

*పతంజలిని కుటుంబ సభ్యులంతా గాంధీ అనే పిలుస్తారు.*
*జీవన సత్యాన్ని, సమాజ వాస్తవాన్ని బట్టబయలు చేసిన గాంధీ బయటకెళ్లాడు... మళ్లీ రాకపోవచ్చు...*

అనివార్యమై మరణాన్ని మోయగలం తప్ప రాయలేం
ముఖ్యంగా మనల్ని కదిపిన, కుదిపిన రచయితల్ని తలచుకోగలం తప్ప రాయలేం.
మరీ ముఖ్యంగా మనం బాగా అనుబంధం పెంచుకున్న, కష్టసుఖాల పార మెరిగిన మనుషుల మమతల్ని మననం చేసుకోగలం తప్ప నోరు విప్పి ఏమీ మాట్లాడలేం.

పతంజలి లేరని, ఇక రారని తెలిసి అప్పుడే రెండేళ్ళవుతోంది.
అప్పటినుంచి ఇప్పటిదాకా ఏదో ఒక రూపంలో పతంజలి మిత్రులం ఆయనను, రచనలను తలచుకుంటున్నాం.
నా మటుకు నాకు రాయటానికి ఏదీ రావటం లేదు.
చేయటానికి చాలా ఉందని తెలుసు.
అందులో భాగంగానే ఈ పతంజలి తలపులు...

మరణాలకు ముందుమాటలు వెనకమాటలు అక్కర్లేదు, అవసరమూ కాదు.
మరణించిన వారిని మాటల్లో, మాటల్తో బ్రతికించుకునే ప్రయత్నమే ఇది.
నిజం చెప్పొద్దూ... నేనిక రాయలేకపోతున్నాను.
ఒక్క మాట మాత్రం చెప్తాను.
ముందుకు మిగిలాడు పతంజలి. మనం వెనక మిగిలాం అంతే....
అందుకే 1945లో శ్రీశ్రీ ఇచ్చిన 'సలహా'ను కొనసాగింపుగా ఇస్తున్నాను.

- విశ్వేశ్వరరావు

## సలహా....

ఆంధ్ర దేశంలో గొప్పవారు కావడానికి ఒక చిన్న ఉపాయం ఉంది. అది ఎవరూ అమలులో పెడతారనే నమ్మకం లేదు గానీ అయినా బైటపెట్టక తప్పదు. ఆంధ్రదేశంలో నువ్వు గొప్పవాడివి కాదలచుకుంటే ఒక్కటే మార్గం. చచ్చిపో.

నమ్ము నా మాట. చచ్చిపోయిచూడు. అప్పుడు నీకు అఖండ గౌరవం జరిగితీరుతుంది. అదంతా నీకు కనబడదు - నిజమే. కానీ, ఏ మృత్యువుకీ లొంగని నీ ఆత్మ ఒకటి ఏడిసింది కదూ! అది కనిపెడుతూనే ఉంటుంది. నీకు జరిగే మర్యాదలన్నింటినీ. నీ మరణాన్ని పురస్కరించుకొని టౌను హాలులో జరిగే సానుభూతి సభలో నీ ఆత్మ చూరునుంచి వేళ్లాడుతూ వినబడని కరతాళ ధ్వనులు చేస్తుంది. నువ్వు బతికి ఉన్నప్పుడు నిన్ను తిట్టిపోసిన మిత్రులే నీ సుగుణ పరంపరలను జాబితా వేస్తూంటే నీ ఆత్మకు కలిగే ఆనందాన్ని స్మరించుకొని అయినా వెంటనే చచ్చిపో నాయనా వెంటనే చచ్చిపో.

ఇంకో సంగతి. నువ్వు ఆంధ్ర దేశం నుంచి వీలయినంత హెచ్చు గొప్పతనం పిండుకోవాలంటే సాధ్యమైనంత దూరంగా పారిపోయి జీవించవలసిందని నా సలహా. ఎంత దూరం పోతే అంత పొడుగ్గా సాగుతుంది నీ పేరు. ఇంతట్లో నువ్వు చచ్చిపోయావన్న కబురు తెలుస్తుంది. ఆ రోజు ఆంధ్రులకు పర్వదినం. ప్రతి పట్టణంలోనూ, పల్లెటూరులోనూ అవాఙ్మానస గోచరమైన మహోత్సాహం వెల్లివిరుస్తుంది. నిన్ను ఎరగని వాళ్లంటూ ఉండరు. “ఆయన మా యింటి పక్కనే ఉండేవాడు”, “మేమిద్దరమూ కాలినడకన పదిమైళ్లు ప్రయాణం చేస్తిమి”, “మా పిల్లలందరికి ఆయన చాకలేట్లు పంచిపెట్టేవాడు”. ఇత్యాదయ.

తెలుగు పత్రికలన్నీ నీ మీద సంపాదకీయాలు వ్రాస్తాయి. వాటిని వ్యాస పిండాలని ‘ఆరుద్ర’ లాంటి పెంకి పురుగు అంటేనేంగాక? తెలుగు పత్రికలో సంపాదకీయాలకి నీ అకాల మఋనం (నువ్వెప్పుడు చచ్చిపోయినా అకాల మరణమే సకాలంలో ఎవ్వరూ మరణించరనేది అందరికీ తెలిసిన రహస్యం) కారణం కావడం కంటె నువ్వు కోరుకోదగ్గ దేముంటుంది? ప్రతి పత్రికా నీ ఆత్మకి శాంతి లభించాలని పరమేశ్వరుణ్ణి కోరుతుంది. అది నీ ఆముష్మిక యాత్రకి ఎంత తోడ్పడుతుందో వేరే చెప్పాలా?

బతికివున్న వాళ్ళ లోపాలను ఎంత శ్రద్ధగా స్తనశల్య పరీక్షగా యెంచగలరో చచ్చిపోయిన వాళ్ళ సద్గుణాలను కూడా అంత నిర్దుష్టంగా, నిష్కామకర్మగా బేరీజు వెయ్యగలిగిన వారు ఒక్క ఆంధ్రులే అని మరచిపోకు.

నీ ‘విలువ’కు తగ్గ మూల్యం ఒక్క ఆంధ్రదేశంలోనే లభించగలదని ఘంటాపథంగా చెప్పగలను. కానీ దీనికి ఒకటే షరతు వుంది. చచ్చిపోవాలి.

*‘ఆనందవాణి’ వారపత్రిక 15.7.1945*



జీవిత సగభాగంగానే కాక, ఎప్పటికీ నా నిజభాగంగా జీవించారు. ఏ లోటు తెలీకుండా తండ్రిగా, భర్తగా, బిడ్డగా నన్ను చూసుకున్నారు. భౌతికంగా దూరం అయినా, జ్ఞాపకాలలో నాకు అతి దగ్గరగానే ఉన్నారు....

ప్రేమతో

మీ అర్ధాంగి

ప్రమీ



# డాడీ...

మీరు ప్రాణం పోసినందుకు మీ కన్నబిడ్డలయ్యాం... జన్మనిచ్చినందుకు మాత్రమే కన్నతండ్రిగా మిగిలిపోలేదు మీరు... తండ్రి అనే మాటకి పరిపూర్ణ స్వరూపంగా మా గుండెల్లో మిగిలిపోయారు... ఎంతోమంది కన్న తండ్రులు, వారి జీవితంలో చేసి, చూసిన తప్పులకి 'అనుభవం' అనే పేరు పెట్టుకుంటారు. ఆ 'అనుభవం' నేర్పిన అనుమానానికి, 'రక్షణ' అని పేరు పెట్టి, పిల్లల స్వేచ్ఛని హరిస్తున్నారు.. కానీ ఎన్నడూ మీరు అలా చేయలేదు. మీ రచనల్లో కనబడే అభ్యుదయానికి ప్రతిరూపంగా మమ్మల్ని చూసుకున్నారు... మీ ప్రేమ, అభిమానాలతో మనుషులుగా రూపుదిద్దుకున్నాం... ఎల్లప్పుడూ మా మనసులలో మీ ముద్ర చెరిగిపోనిది.

మీ రక్తం పంచుకుని పుట్టింది మేము. కానీ మీ మనసు నుండి పుట్టుకొచ్చి మీ ఆలోచనలకి ప్రతిరూపంగా నిలిచిన పాత్రలు 'వీరబొబ్బిలి', 'గోపాత్రుడు', 'ఫకీర్‌రాజు'.. మరెన్నో.... పాత్రలుగా పుట్టుకొచ్చినా, వారిని మీ మానసపుత్రులుగా అనుకోవడమే సరి అయిన భావన. వారిపై మీకున్న అమితమైన ప్రేమను చూసి, మాకు ఈర్ష్య కలిగి నవ్వుకున్న రోజులెన్నో....

వ్యాధి ఒంట్లో శక్తిని హరిస్తున్న రోజులలో, అడుగు తీసి అడుగు వెయ్యలేకపోతున్న రోజు, 'ఎక్కడికన్నా వెళ్దామా డాడీ?' అని అడిగిన రోజు, బుక్ షాపుకి వెళ్దామన్న మీ కోరిక, సాహిత్యంపై మీకున్న అభిమానానికి, మీ అణువణువులో నిండిన సాహితీతృష్ణకి ఉదాహరణగా ఎప్పటికీ నిలిచే ఉంటుంది... మీలాగే సాహిత్యంపై మీకున్న ప్రేమ కూడా, మీరు సృష్టించిన పాత్రల ద్వారా ఎప్పటికీ నిలిచే వుంటుంది డాడీ! భౌతికంగా మీరు మా మధ్యలో ఉండకపోవచ్చు కానీ, జ్ఞాపకాల రూపంలో, మా జీవిత గమనంలో, ప్రతి అడుగులో తోడుంటారు. మా గమనాన్ని సూచిస్తుంటారు.. మీ బిడ్డలం అయినందుకు ధన్యులం డాడీ....

ప్రేమతో మీ

శాంతి, నీలు, షాలు

# మిస్ యు డాడీ

పతంజలి గారి మూడు లోకాలలో ఒక లోకాన్ని నేను. మా డాడీ రచనల గురించి ఆయన మిత్రులకి, అభిమానులకి అన్నీ తెలుసు. నేను కొత్తగా చెప్పేవి ఏమీ లేవు. ఆయన మమ్మల్ని ఎంతగా ప్రేమించారో, సాహిత్యాన్ని, జర్నలిజాన్ని, వైద్యాన్ని అంతే సమంగా ప్రేమించారు. బహుశా కొంచెం ఎక్కువే ప్రేమించారేమో. కానీ ఎన్నడూ మాకు ఏదీ తక్కువ చెయ్యలేదు. కొడుకులు లేరని ఏనాడూ బాదపడలేదు. ఆడపిల్లలు ధైర్యంగా, ఇండిపెండెంట్‌గా ఉంటే ఆయనకు చాలా ఇష్టం. మాకు కరాటే నేర్పించారు.

ఆయన మాకు నేర్పిన వాటిల్లో నాకు బాగా గుర్తుండిపోయినది 'బి హ్యూమన్' అనే మాట. దేవుడిలా గొప్పగా అక్కర్లేదు, మనిషిగా పుట్టినందుకు మనిషిగా ఉండాలి అని. ఇంకొకళ్ళకి అన్యాయం చేయకుండా ఉంటే చాలు అని. అందరినీ సమంగా చూడమని. అందుకేనేమో ఆయన మనుష్యులమీద రాసినంత ఈజీగా జంతువుల మీద కూడా నవలలు రాశారు. ఆయన దగ్గరనుంచి నేర్చుకునే అవకాశం అందరికంటే ఎక్కువ నాకే ఉన్నా, అది సవ్యంగా వాడుకోలేని మూర్ఖురాలిని. I consider myself most unfortunate in this regard. ఆయన నవలల్ని చదివి, ఎంజాయ్ చేసి, అక్కడే వదిలేశా కాని, వాటి నుంచి నేర్చుకోవలసినవి మాత్రం ఎపుడూ పట్టించుకోలేదు. ఆయనతో ఎప్పుడూ డిస్కస్ చేయలేదు. “చాలా బాగుంది డాడీ” అని మాత్రం చెప్పేవాళ్ళం. అంతకంటే ఎక్కువ వాటి గురించి మాట్లాడే ఇంటెలిజెన్స్, నాలెడ్జ్ నాకు అప్పుడు లేవు. పాపం డాడీ ఆయన కూతుళ్ళు ఇగ్నోరెంట్ ఫూల్స్ అని సరిపెట్టుకునేవారేమో. పుస్తకాలు చదివే అలవాటు ఉన్నా, డాడీ దగ్గర ఉన్న పుస్తకాలని ఎప్పుడూ పట్టించుకోలేదు. Now I know, they were some master pieces among them. పెళ్ళయి సింగపూర్ వెళ్ళిపోయాక ఫోన్‌లో ఆయనతో మాట్లాడినప్పుడు “డాడీ నేను ఫలానా బుక్ చదివాను అని చెప్పినప్పుడు, "Good child, but there are a lot of good books out there, read them" అనేవారు. ఆ "good books" అంటే ఏమిటో నేను ఎప్పుడూ అడగలేదు. అడిగితే చెప్పేవారేమో! ఇప్పుడు అడగాలని ఉంది. It's too late. ఆయన

ఫ్రెండ్స్‌తో షేర్ చేసుకున్నట్టు మాతో కూడా ఆయనకి నచ్చిన బుక్స్ గురించి రైటర్స్ గురించి షేర్ చేసుకుని వుంటే ఎంత బాగుండేదో? నామిని అంకుల్‌కి చెప్పిన గోగుల్ కథలు, టాల్‌స్టాయ్, 'ఆరడగుల నేల' కథ నాకు కూడా చెప్పి వుంటే ఎంత బాగుండేదో?

ఆయనకి జ్ఞాపకశక్తి చాలా ఎక్కువ. హిస్టరీ గురించి, రాజుల చరిత్రల గురించి, ఆస్ట్రానమీ గురించి, పాల్‌మిస్ట్రీ గురించి, ఆయుర్వేదం గురించి, ఇంకా చాలా చెప్పేవారు. ఇప్పుడు ఒక్కటి కూడా గుర్తులేదు. ఆయన సరదాగా నేర్పించిన పాట ఒకటి మాత్రం బాగా గుర్తుంది. "సూరీడు, చందురుడు చుట్టమే రంగో, కాళ్ళకి నీళ్ళిచ్చి కన్నీళ్ళు తీసి... పెద తోట్లో పెదమల్లి వాడిపోయింది, బెద్ది శంకరన్న యాడున్నాడన్నో..." ఆయనకి ఉన్న జ్ఞాపకశక్తిలో వెయ్యో వంతు అన్నా నాకు వుంటే బాగుండేది అనిపిస్తుంది.... ఆయన చెప్పిన విషయాలని గుర్తుంచుకుని వుంటే ఎంత బాగుండేది అనిపిస్తోంది. ఆయన పోయాక ఆయన నవలల్ని మళ్ళీ చదివా. ఇప్పుడు చాలా విషయాలు ఆయన్ని అడిగి తెలుసుకోవాలని వుంది.

డాడీ ఆరోగ్యం పాడయిన తరువాత నేను ఆయనతో మూడు నెలలు మాత్రమే ఉన్నాను. ఆ మూడు నెలల్లో, ఆయనకి ఇష్టమయిన పుస్తకాల గురించి, ఆయన నవలల గురించి మాట్లాడే ప్రయత్నం చేశా. కానీ డాడీ చాలా తక్కువ మాట్లాడేవారు. నవ్వించే ప్రయత్నం చేశా. నవ్వేవారు కాదు. "ఎందుకు డాడీ నవ్వట్లేదు?" అని ఒక స్టుపిడ్ క్వశ్చన్ వేశా. "నవ్వాలని లేదమ్మా" అన్నారంతే. ఒకరోజు బయటికి వెళదాము డాడీ అని అంటే పంజాగుట్ట లోని హిమాలయ బుక్ స్టోర్స్‌కి వెళదాము అని అన్నారు. అక్కడకి వెళ్ళాక నడిచే ఓపిక లేక కూర్చుని, "వెళ్ళి సైన్స్ ఫిక్షన్‌లో మంచి పుస్తకాలు ఏమయినా ఉంటే తీసుకురా" అన్నారు. Michael Crichton's "The Lost World" సెలక్ట్ చేసుకున్నారు. "నేను కొంటాను డాడీ మీ కోసం" అన్నాను. ఇంటికెళ్ళాక కొన్ని రోజులు చదివారు. ఆయన చదివిన ఆఖరి పుస్తకం అదే. నవంబర్‌లో ఒక రోజు వార్తలు చూసి, Michael Crichton చనిపోయాడట డాడీ అని చెపితే, "బాగా తాగేసి వుంటాడు" అన్నారు. ఒకసారి మా అక్కతో అన్నారంట. "చిన్నది బాగా తెలివయింది" అని, "మన చిన్ను గాడికి అంత మంచి ఇంగ్లీష్ ఎలా వచ్చింది?" అని. "అది పుస్తకాలు చదువుతుంది డాడీ" అని అక్క చెప్పిందంట.

ఆయన చివరి పుస్తకం రిలీజ్ ఫంక్షన్ రోజు చాలా సంతోషంగా కనిపించారు. తరువాత రోజు ఫంక్షన్ ఫొటోలు చూపించాక 'నన్ను చూస్తుంటే నాకే భయంగా వుంది' అని బాధపడ్డారు. ఆ రోజు ఆయనకి ఎంతో ఇష్టమయిన బుద్దుడి విగ్రహం కొని తెచ్చా.

కవర్ ఓపెన్ చేసి, చాలా ఖరీదు వుంటుంది కదా అన్నారు. ఇంటికొచ్చిన వాళ్ళకి ఆ బొమ్మ చూపించి, "Its very expensive, నా కూతురు నా కోసం కొన్నాది." అని చెప్పారు. డాడీకి నచ్చినది ఇచ్చాననే తృప్తి ఇప్పుడు నాకు వుంది. ఇప్పుడు ఆ బొమ్మ కూడా నా దగ్గరే వుంది.

ఒకరోజు చేయి పట్టుకుని రోడ్డు మీద నడిపించుకుని తీసుకువెళుతుంటే, "చూసిన వాళ్ళు నన్ను మీ తాతయ్య అనుకుంటారు తల్లీ" అన్నారు. లోపల చెప్పలేని బాధ. "ఛీ అదేంటి డాడీ మీరు అలా ఏమీ లేరు" అన్నా."కీమోథెరఫీ పూర్తయ్యాక మళ్ళీ ముందులాగా అయిపోతారు" అన్నా. ఆయన మమ్మల్ని ఏరోజూ ఒక మాట కూడా అనలేదు. కానీ కీమోథెరఫీ ఎఫెక్ట్‌కి కోపంగా, చిరాకుగా వుండేవారు. ఒకరోజు చోడు జావ తాగమని బలవంతం పెడుతుంటే, "వదలవా బంక దెయ్యం దానా" అని తిట్టారు. ఇప్పటికీ తలచుకుంటే నవ్వొస్తుంది. అలా కొత్తరకంగా, వెరైటీ పేర్లు పెట్టేవారు మా డాడీ ఒక్కరే. ఆయన సెన్సాఫ్ హ్యూమర్ నాకు కూడా కొంచెం అబ్బినందుకు కొంచెం గర్వంగా ఫీలవుతుంటాను.

ఆయనకి వేట మాంసాలు అంటే చాలా ఇష్టం. అడవి పంది మాంసం అని, ఓర్లని, దుప్పి అని, కణుసు అని, కోమటి సంచులని, రకరకాలు ఇష్టం. "అన్నీ తినాలి. అది తినను, ఇది తినను అనే వాళ్ళని లాగి లెంపకాయ కొట్టాలి" అనేవారు. సినిమాల్లో మాయాబజార్, దాన వీర శూర కర్ణ, క్షణక్షణం, మనీ లాంటివి, జాకీచాన్, జెట్‌లీ, బ్రూస్‌లీ సినిమాలు ఎంజాయ్ చేసేవారు. ఇంగ్లీష్ యాక్షన్ సినిమాలు భలే ఎంజాయ్ చేసేవారు. "అవి బాగుంటాయి, ఒకళ్ళని ఒకళ్ళు తుపాకులు పట్టుకుని కాల్చేసుకుంటూ వుంటారు" అనేవారు. HBO కాని, స్టార్ మూవీస్ కానీ పెట్టుకున్నప్పుడు మంచి యాక్షన్ సినిమా ఏదయినా వస్తే "ఉంచరా ఈ సినిమా బావుంటుంది" అనేవారు. పాపం అంతలోనే "The End" వచ్చేసేది. డాడీకి పేకాట అంటే కూడా ఇష్టం. కానీ పాపం ఎప్పుడూ ఓడిపోయేవారు. ఆయన చివరి రోజుల్లో మమ్మల్ని పేకాట ఆడదాము రండి అని అనేవారు. రోజూ ఆడేవాళ్ళం. రాత్రుళ్ళు నిద్రపట్టక పోతే పిలిచి "పేకాట ఆడదాము రండ్రా" అనేవారు. మేము ఏదో రకంగా ఆయన గెలిచేట్టు చేసేవాళ్ళం. అప్పుడు డాడీ చాలా సంతోషంగా, "నేను లైఫ్‌లో ఎప్పుడూ ఇలా పేకాట్లో గెలవలేదు. ఎప్పుడూ ఇలా డబ్బులు రాలేదు" అన్నారు.

నాకు సింగపూర్‌లో ఒక పబ్లిషింగ్ కంపెనీలో ఎడిటర్ జాబ్ వచ్చిందని ఆయన చాలా గర్వపడ్డారు. ఆయన ఫ్రెండ్స్ అందరికీ గొప్పగా చెప్పారట. "నా కూతురు

సింగపూర్‌లో ఎడిటర్" అని. ఆయనకి నా మీద, నా లాంగ్వేజ్ మీద కొంచెం నమ్మకం వచ్చి, "గోపాత్రుడు" నవలని ఇంగ్లీష్ లోకి ట్రాన్స్‌లేట్ చేద్దామని నాతో అన్నారు ఒకరోజు. నువ్వు ట్రాన్స్‌లేట్ చేయి, నేను లాస్ట్‌లో చెక్ చేసి, కరెక్షన్స్ వుంటే చెపుతాను అన్నారు. ట్రాన్స్‌లేట్ అంటే వర్డ్ టు వర్డ్ మార్చటం కాదు, "Transcreate" చేయాలి అన్నారు. రమణ జివి అంకుల్ కి చెప్పారు. "నా కూతురు నా నవల ట్రాన్స్‌లేట్ చేస్తుంది" అని. నా మీద అంత నమ్మకం ఎలా వచ్చిందో తెలీదు. ఆ నమ్మకమే నాకు ధైర్యాన్నిచ్చింది. ఎప్పటికప్పుడు ఆయనకి చూపించేదాన్ని. కరెక్షన్స్ చెప్పేవారు. "You are doing a good job my child" అన్నారు. సగం ట్రాన్స్‌లేట్ చేశా. ఇంతలో ఆయన మమ్మల్ని వదలి వెళ్ళిపోయారు. మిగతా సగం పూర్తిచేసే ధైర్యం రావటం లేదు. కరెక్ట్ చేయడానికి డాడీ లేరు అనే భయం వుంది. కానీ ఆయన నన్ను నమ్మారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. I should make him proud. ఆయన కోసం తప్పకుండా పూర్తి చేస్తా. పెద్ద ఆర్టిస్ట్‌లాగా ఏదో పెయింటింగ్ వేసి ఆయనకి చూపిస్తే, "ముందు నా పెయింటింగ్ వేయి" అన్నారు. డాడీ పోయాక ఆయన పోర్ట్రయిట్ వేశా. కానీ ఆయన ఉన్నప్పుడు ఎందుకు వేయలేకపోయానా అని బాధగా వుంటుంది.

మా డాడీ మాకు చెప్పలేనంత ప్రేమ ఇచ్చారు. ఇంక జీవితంలో ఆయన లాంటి మనిషిని మళ్ళీ చూడలేము. ఆయన కూతుర్ని అయినందుకు చాలా గర్వంగా వున్నది. What did I do to deserve him as a father అని అనిపిస్తుంది. ఇప్పుడు నాకు పదకొండు నెలల బాబు వున్నాడు. మా డాడీ పేరు పెట్టుకున్నాను. డాడీ తిరిగొచ్చారని అనుకుంటున్నాను. వాడికి మా డాడీ లాగే పెన్నులంటే చాలా ఇష్టం. వాడిని గుండెలపై పెట్టుకుని ఆడించటానికి వాడి తాత లేరని, వాడికి ఆయనతో స్పెండ్ చేసే అదృష్టం లేకుండా పోయిందని, చాలా బాధగా ఉంటుంది. ఆయన గురించి నేను ఎన్ని చెప్పినా, స్వయంగా ఆయన్ని చూడలేని లోటు తీర్చలేను కదా. ఆయన మాకు దూరమై రెండేళ్ళు అవుతుంది. కానీ రోజూ గుర్తొస్తారు. గుండె పగిలేలా ఏడవాలనిపిస్తుంది.

- షాలిని

# ఓన్లీ పతంజలి

బెజవాడ 1979. ఒక సాయంత్రం సబ్‌ఎడిటర్ పతంజలి బెంజ్ కంపెనీ సెంటర్‌లోని ఈనాడు కాంపౌండ్ నుంచి వచ్చాడు. చుట్టుగుంట, చంద్రం బిల్డింగ్స్‌లోని విశాలాంధ్ర డైలీకి మరో మహాసబెడిటర్నైన నేను కలిశాను. అరటావు కాయితాల కట్ట అందించాడు. కొక్కిరాయి రాతలో "ఖాకీవనం" అని రాసుంది. రాత్రికి రాత్రే చదివేశా. తెల్లారే పరిగెట్టుకుంటూ పోయి విశాలాంధ్ర నవలల పోటీకిచ్చా. ప్రైజ్ రాలేదు.

హైదరాబాద్, 1995 ఒక మధ్యాహ్నం. శంకర మఠం నుంచి హెర్బల్ హెల్ప్ ఆస్పత్రి వైద్యులు శ్రీ యోగపతంజలి టాంక్‌బండ్ దగ్గర ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కాంపౌండ్‌కు వచ్చాడు. చేతిలో పదేళ్ళనాటి పాతడైరీ. ఆంధ్రప్రభలో ఎలెక్షన్ కార్టూన్‌లకి కిరాయికి కుదిరిన నన్ను బైటికి రమ్మని ఛాలెంజ్ చేశాడు.టాంక్‌బండ్ కేఫ్‌లో రెండు రౌండ్ల చాయ్‌లూ గుప్పెడు సిగరెట్లతో బలవంతంగా నవల చదివించాడు. 'పిలకతిరుగుడు పువ్వు'కి రంగుల్లో బొమ్మలేసి ఇండియాటుడేకి యమర్జంట్‌గా పంపేయాలన్నాడు. రాత్రికి రాత్రే బొమ్మలేసేసి మర్నాడే ఇండియాటుడే రాజేంద్రకి పోస్టుపని కూడా ఆఘమేఘాలమీద ముగించా.

ఆ బెజవాడ సాయంత్రానికి, ఈ హైదరాబాద్ మధ్యాహ్నానికీ మధ్య రెండు దశాబ్దాలున్నాయి. పతంజలి రాతల్లో చెప్పలేనంత మార్పు వచ్చింది. రచనకీ కళకీ ఏమాత్రం సంబంధం లేని జర్నలిజం కెరీర్‌లో మరీ సినిమాటిక్ మార్పులొచ్చాయి.

ఖాకీవనం చదువుతున్నప్పుడు అబ్బో అనిపించింది. తీరా విశాలాంధ్ర వాళ్ళు కనీసం కన్సోలేషన్ కూడా ఇవ్వలేదని తెల్సి తల్లకిందులయ్యా. హోటల్ గదిలో కేతు విశ్వనాథరెడ్డితో తుమ్మల వెంకట్రామయ్య గారితో తగువు. ప్రైజ్ ఇవ్వకపోవడానికి గల సోషలిస్టు రియలిస్ట్ మార్క్సిస్టు తత్వసౌందర్యశాస్త్ర విశ్లేషణని కేతు చెపుతుంటే బొత్తిగా గిట్టలేదు. తర్వాత "చతుర"లో చలసాని ప్రసాదరావు ఆ నవలవేశాడు. అంతకుముందు కథలు రాసినా జనం ఖాకీవనంతోనే పతంజలిని చూశారు. అప్పుడతను మన సాహిత్యరంగంలో మినీ హీరో. వెంటనే అదే ఫార్ములాతో మరోటి రాసికొడితే జనం పడతారు కదా. శ్రీకాకుళం నుంచి ఎర్రగాలి వీస్తోంది. విరసం వేవ్. విప్లవ ఫార్ములా వేస్తే

చాలు, ఈలలూ చప్పట్లతో ప్రేక్షకులంతా సిద్ధంగా ఉన్నారు. కానీ ఖాకీవనం క్లోన్ మళ్ళీ రాలేదు. చాలాకాలం పతంజలి (అచ్చులో) ఏం రాయలేదు. పురాణం గారి జ్యోతి వీక్లీ స్పెషల్ ఇష్యూ 'వీరబొబ్బిలి'ని తెచ్చింది. ఖాకీవనానికీ దానికీ చాలా తేడా. చెప్పడంలో, చూపడంలో, రాసేవరుసలో అసలు పోలికే లేదు. పతంజలి బ్రాండ్ హ్యూమరూ వెటకారాల్లాంటి క్వాలిటీ గ్యారంటీ మామూలే. ఐఎస్ఐ మార్కులేని అనేక అభిప్రాయాలు గల మేము అటూ ఇటూ చూసి ఒపీనియన్స్ ఛేంజ్‌చేశాం. అజ్ఞానసంపద ఉండగా అభిప్రాయాలకు కొదవేంటి? అయితే ఒపీనియన్స్ ఛేంజ్ చేసింది మేం కాదు, పతంజలే. రావిశాస్త్రి మిమిక్రీ రాస్తే వేయడానికి పురాణం రెడీ. క్రైం థ్రిల్లర్ కోసం సకల సపరివార పత్రికలూ పేజీలు పరచుకున్నాయి. అర్జంట్‌గా అరుణపతాకను చేబూనితే సాహితీలోకాన్ని శాసిస్తున్న గాలివాలులో ఎర్రెర్రగా ఎగిరిపోవచ్చు. ఆదివారం సాహిత్యపేజీల వివాదాల్లో హాట్‌కేక్ కావచ్చు. కానీ పతంజలి అలా చేయలేదు. పతంజలికి అలా జరగనూ లేదు. ఎందువలన? అంటే ఆ దైవఘటన గురించి తెలుగుసాహితీ విమర్శకులు ఎప్పుడో ఒకప్పుడు కనీసం మోకాలు లోతుకైనా విశ్లేషించాలి. (విమర్శకులు వింటారంటారా? వాళ్ళకు తీరిక ఉంటుందంటారా?)

మాలాగా పతంజలితో కలిసి పనిచేసిన వాళ్ళం మాత్రం వైజాగ్ ఈనాడులో ఉన్నప్పుడు ఆ కథ రాశాడూ! తిరుపతికి ట్రాన్స్‌ఫరయ్యాక 'పెంపుడు జంతువులు', మరి 'చూపున్నపాట' ఉదయానికొచ్చాక అని మాటాడుకొంటాం. లేదా నాలాంటివాడు పతంజలి దగ్గరికెళ్ళి కూచుని ఆ చూపున్నపాటేంటండి బాబో, మెలోడ్రామా తాతలాగుందంటే, నీకు తెల్దులేరా అబ్బాయ్! మేజికల్ రియలిజం అని ఒకడున్నాడూ, మార్క్వెజ్ అని మరొకడున్నాడూ అని తెగ డిఫెండ్ చేసుకునేవాడు. మాకు తెలుసులేండీ, మేవూ చదూకునే చచ్చాం కానీ ఆ మెలోడ్రామా సంగతేటి అని నిలదీస్తే "ఏటంతవ్ ఏటంతవ్ అంటే నానేటంతనూ" అని వెటకరించేవాడు.

పికాసోకి పింక్‌పీరియడ్ ఎల్లో పిరియడ్‌లున్నయ్. పతంజలికి చేపలు పెంచే పీరియడ్, పిట్టలు పెంచే పీరియడ్, జాతకాలూ ఎస్ట్రాలజీ పీరియడ్ పైకి కనిపించాయి. ఉదయం పత్రిక నుండి బయటికెళ్ళి సొంతపత్రిక పెట్టడం తిరిగొచ్చి పచ్చళ్ళకొట్టు పెట్టి, అందులో కూచుని ఆస్కార్‌వైల్డ్ కంప్లీట్ వర్క్స్ చదువుకుంటుంటే ఫణికుమార్ లాంటి అమాయక సాహిత్యాభిమానులొచ్చి ప్రేమకోసమై పచ్చళ్ళు కొనడం వంటివి కంటికి కనిపించాయి. టాల్‌స్టాయ్ రచయిత. మిగతావాళ్ళంతా తక్కువోళ్ళు. ఫలానోడే గాయకుడు అంటూ అర్ధరాత్రి పతంజలి పాడిన గద్దర్ పాటలే వినిపించాయి. పతంజలిలా

కనిపించిందీ, పతంజలిలా వినిపించిందీ, పతంజలీ చాలా వేరేమో! అందరూ చేసేపనే చేస్తున్నా ఆయన మాత్రం రచన గురించీ రచన కాని దాని గురించీ వంటరిగా వెతుక్కున్నాడు.ఎవరి అడ్రస్ గురించి ఎవరి దగ్గరికీ వెళ్ళి అడిగిన దాఖలాల్లేవు. దారి మధ్య లోకువగా కనిపించిన నామిని సుబ్రమణిలాంటి వాళ్ళకి తనకి తెలిసిందో, తెలుసుకున్నా ననుకుందో చెప్పి వుంటాడంతే.

చివరికి ఇది రచన. ఇది కాదని పతంజలి పట్టాడో లేదో కాని పురాణం మాత్రం ఏదో పసిగట్టాడు. ఇలాటి భవంతి కట్టలేనందుకూ, ఇలాటి కారు కొనలేనందుకూ, పక్కవాడి మీద పడేడ్చే మల్టీమిలియనీర్‌లాగా "ఇలాటి రచన చేయలేనందుకు" అసూయపడుతున్నా నన్నాడు. ఇంకాస్త ముందుకెళ్ళి గురజాడ తర్వాత వీడేనన్నాడు. వీడు వాడు కదా అని బెంగెట్టుకోనవసరం లేదు. రచనలున్నాయి చాలు. విజయనగరం దగ్గర అలమండ గ్రామవాస్తవ్యులు కాకర్లపూడి నారసింహ యోగపతంజలి 70వ దశకం మొదట్లో 'దిక్కుమాలిన కాలేజి' కథల సంపుటితో కొద్దిపాటి పాఠకజనానికి కనిపించాడు. జర్నలిస్టు ఉద్యోగం రీత్యా విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ మళ్ళీ వైజాగ్ చుట్టివచ్చినా, ఉదయం, సమయం, ఆంధ్రభూమి ఎడిటర్‌గా పనిచేసినా సరే, మా అలమండ మా జామి పోలీస్‌స్టేషన్ అంటూ కబుర్లు చెప్పే విలేజ్‌బమ్‌గానే మిగిలిపోయాడు. ~~ఈ~~ మధ్యకాలంలో ఆయన రాసిన వాల్యూం లెక్కలేనంత ఉంది. అందుకోసం ఆయన వెతికిందీ చదివిందీ వందరెట్లు ఎక్కువ. ఒక సిట్టింగ్‌లో కాఫ్కా, కామూ కథలు చెప్తే మరో మీటింగ్‌లో దాస్తొ విస్కీ టాల్‌స్టాయ్ నవలలొచ్చాయి. ఇలాటి రీటోల్డ్ కథలన్నీ 'జ్ఞాపకకథలు' పేరిట మహానగర్‌లో రాశాడు.

'శభాసో మపాసా' పేరిట ఉదయం వీక్లీలో మొపాసా కథలెన్నో మళ్ళీ చెప్పాడు. రచయిత కావాలనుకునేవాళ్ళకు బతుకుని పెయింట్ చేద్దామనుకునే వాళ్ళకి ఇవి రెడీమేడ్ గైడ్స్.

80వ దశకం మొదట్లో మా జర్నలిస్టుల బతుకుల మీద 'పెంపుడు జంతువులు' నవల మంచి జోకులూ, క్రైమ్, థ్రిల్‌తో నడుస్తుంది గానీ ఆ తర్వాత పతంజలి రచనల్లో పెద్దస్వీప్, గ్రేట్‌లీప్ కనిపించింది. ఉదయం పత్రిక మొదలయినప్పుడు ఆయన రాసిన 36 వేట కథలు అబ్బురపరుస్తాయి. మా జిమ్ కార్బెట్ అని గానీ మన కార్బెట్ ముత్తాత అని గానీ తెలుగువాళ్ళు బోరవిరుచుకోవచ్చు. 'అప్పన్న సర్దార్' చదివి విరగబడి నవ్వలేక చస్తే సంక్షోభకాలంలో ఆయన రాసిన 'పతంజలి భాష్యం' ఇమోషనల్ ఇంపల్సివ్ థింకర్‌గా నిలబెడుతుంది. తర్వాత వచ్చిన 'గోపాత్రుడు', 'పిలకతిరుగుడు పువ్వు', 'దెయ్యం

ఆత్మకథ' తెలుగుదేశం అపురూపంగా ప్రపంచానికి చూపి గర్వపడే మాన్యుమెంట్స్. ప్రపంచంలో జరిగే అనేకమైన అడ్డమైన ఘటనల మీద ప్రతిరోజూ ఎడిటోరియల్ రాయడం కంటే పరమనీచమైన పని లేదని అసహ్యించుకునే పతంజలి రాసిన కొన్ని ఎడిట్స్ జిగేలుమంటాయి. రాచమల్లు రామచంద్రారెడ్డి చనిపోయినపుడు ఒక్క పావుగంటలో ఆయన రాసిన 'ఆ ఒక్కడు ...' అంత ఎత్తున కట్టిన పిరమిడ్! గురజాడ, శివశంకరశాస్త్రి, మల్లాది, చాసో, చలం, కొకు, రావిశాస్త్రి లాంటి మనందరి సాంస్కృతిక వారసత్వాన్ని ఒక చిన్న ఎడిట్ 'కాళ్లేతులు లేని'సాహిత్యంలో పతంజలి ఛాలెంజ్ చేస్తాడు. మనకింతకాలం పాతుకున్న పవిత్రమైన నమ్మకాల కాళ్ళు తెగనరుకుతాడు.

'గోపీ స్మృతి' ఈ కథల్ని వేస్తుందంటే ఎంతో గొప్పనిపిస్తోంది. ఇంతకాలం పతంజలి నవలలూ కథలూ చాలా నాసిగా అనామకంగా అచ్చుయ్యాయి. ఒక్కటీ తిన్నగా రాలేదు. పతంజలి కలెక్టెడ్ వర్క్స్‌ని అందంగా ఎవరైనా తీసుకొస్తే బావుంటుంది. ఎవ్వరూ తీసుకురాపోతే యాచన, దొంగతనం, కిడ్నాప్ లేదా క్లెమోర్‌లాంటి ఆధునిక పద్ధతుల్లో డబ్బు సంపాయించి నేనే తీసుకువస్తానని భయంగా ఉంది.

ఎందుకంటే పతంజలి లాంటి విస్తృతిగల, తలతిక్క గల ఆలోచన గల, చదవగల, రాయగల పరమ అవకతవక పిచ్చోడు తెలుగు సాహిత్యానికి దొరకడు. అందుకే ఆ మధ్య ఎవరో వచ్చి ఏదో ఆవిష్కరణ సభలో ఆయన పేరు వేయడానికి ముందు జర్నలిస్ట్, ఎడిటర్, నావలిస్ట్, రైటర్ ఏం రాయమంటారంటే ఏదీ వద్దన్నాడాయన. పేరు ముందు ఏదీ రాయకుండా ఓన్లీ పతంజలి అని వదిలేయమంటారా అని అడిగితే అవును, 'ఓన్లీ పతంజలి' అని రాయండన్నాడు. నిజమేగా!

- మోహన్

# ధార్మికాగ్రహం

మీర్నమ్మరు గానీ - పతంజలిగారితో నాకూ కొంత పరిచయముందనీ ఆయన్ని మొట్టమొదటి సారి చూచినపుడు నాకు చాలా కోపం వచ్చిందనీ ఒక ఋజువర్తనుడితో మరొక అరాచకవాదికి కూడ ఎంతో కొంత ఆ పరిచయమనేది పెరుగుతూ పోతూ ఉండవచ్చునని చెప్తే. కోపం ఎందుకొచ్చిందంటే... చేతి రాత రూపంలో ఉన్న 'ఖాకీవనం' నవల ఆ రోజుల్లో రౌండ్స్ కొడ్తూ కొడ్తూ ఖాదర్ మొహియుద్దీన్ ద్వారా నా చేతికొచ్చినపుడు ఎవఁడ్రా వీడు ఇంత సంస్కారరహితంగా పోలీసు వ్యవస్థ మీదా, పోలీసు అధికారుల మీదా ఇంత క్రోధంగా, కక్షగా, కచ్చగా, నికృష్ఠంగా, నిష్ఠూరంగా రాస్తాడూ అని. బహిరంతర చైతన్యాలు కొంచెం విచ్చుకుంటూండగా రక్షకభట కుటుంబాల సభ్యులతో కొంత పరిచయం కొద్ది సామీప్యంలోనూ మరికొంత సాన్నిహిత్యంలోనూ వృద్ధిపొందుతుండగా నా ప్రాపంచిక జ్ఞానానికి కాస్తంత జ్ఞానోదయమైంది. అవును నిజమే అది ఖాకీవనమే అందులోంచే లాఠీలు  మొలుస్తాయని తెలిసొచ్చింది.

పతంజలిగారిని ఆఖరుసారి టి.వి.లో సాహిత్య మిత్రులతో సంభాషిస్తున్నప్పుడు చూచినపుడు మొదట కోపానికి బదులు భయం వేసింది. భయంతో కూడిన ఏడుపు వచ్చింది. మృత్యువు మానవుడ్ని జీవించి ఉన్నపుడే, ఆ ఆఖరి రోజుల్లో అంతగా నామరూపాల్లేకుండా పోల్చుకోలేకుండా చేసేస్తుందా అని. అయినా అతడు నవ్వుతూనే మాట్లాడాడు. జీవితానికీ, సాహిత్యానికీ ఏవేవో భాష్యాలు చెప్తున్నట్లే ఉంది గాని ఆ మాటలేవీ విన్పించలేదు. సోఫాలో పక్కనే కూర్చుని శివారెడ్డి పెదవులుపైనా, ముక్కుమీదా చూపుడు వేలుతో చూస్తూ....

ప్రథమ కోపం, ఆఖరి దుఃఖానికీ మధ్య కొన్నికొన్ని స్నేహపూర్వక సంభాషణలు మహా అయితే ఓ ముగ్గురు నలుగురు సాహిత్యమిత్రుల సాయంకాలాలలో కాలాన్ని వాయిదా వేస్తున్న రాత్రిళ్ళలోకి, ఈ మధ్యస్థ స్థితి వీరాభిమాన స్థాయిల్లోకి వెళ్తూ వెళ్తూ.

అప్పట్లో విజయవాడలోనే మొదలు - ఎవరు? ఎవరెవరు? 'ఈనాడు' వాసుదేవరావుగారు, అజంతా, వచ్చేపోయే నగ్నమునీ, ఉత్తినేగాక బోల్డు మందూ మాకూతో

ఎక్కుతూ, దిగుతూ వుండే స్మైల్, స్నేహాల్లో ఇంకా మిగిలిపోతూండే అసంపూర్ణాల్ని తన హాస్య లాస్యాల్తో పూరించే పురాణంగారూ....

పతంజలికి ఒకానొక సాయంకాలం అజంతా పెట్టిన నిక్‌నేమ్ 'పొట్లకాయ', "చల్లని పందిరి కింద చక్కగా సాగదీసి పోషణ చేసిన పొట్లకాయరా! ఆరోగ్యమైన వస్తువురా. మెలికల్లేని పొట్లకాయరా. కాని జాగ్రత్తరా అబ్బాయ్. ఒక్కోసారి కాటేసే శ్వేతనాగు" అన్నారు అజంతా. మేమంతా ముచ్చటపడిపోయి, "మాక్కూడా ముద్దుపేర్లు పెట్టండి అజంతా!" అని అడిగాం ఒకరి తర్వాత ఒకరం. స్మైల్ 'సూర్యకిరణం'. నేను 'కింజల్కం' అట. టి.ఎల్.కాంతారావు మాత్రం - "లంగాకి బొందూ - " 'ప' కింద 'ర' వత్తులాగా వాడేమిట్రా ప్రగతి సాహిత్యం అంటాడు లంగాకి బొందూ లాగా" - - - చాల్బాలు. మిగతా పేర్లు చెప్పను. వాళ్ళందరూ ఇంకా సజీవ స్నేహితులు.

పతంజలిలో చాలా వైరుధ్యాలున్నై. వ్యక్తిగానూ, రచయితగానూ పడిన ఘర్షణలోనివా వైరుధ్యాలు. నా దృష్టిలో అతను చివరిదాకా ఓ ఫ్యూడల్ లార్డే. కాకపోతే ఒక టాల్‌స్టాయ్ (తొలుస్తొయి)లాంటి ఫ్యూడల్ కాంటే. లోలోపలే దస్తొవిస్కీ కూడ దాక్కున్నాడు. పేకాట కాదు గానీ చదరంగం మీద మక్కువ. రాబోయే దశాబ్దాని కవసరమైన ధనాన్ని ముందుగానే ఋణ రూపేణా ఖర్చు చేసేస్తాడు. గొప్ప రచయితలు సమాజానికనే మాటేమో గాని ఋణగ్రస్థులై ఉంటారెప్పటికిన్నూ. సాహిత్యం చివరాఖరికి వాళ్ళకి ఋణపడి ఉంటుందనుకోండి.

'ముత్యాలముగ్గు' స్టైల్లో కొబ్బరిబోండాం సలిలాన్ని స్వీకరించడం ఆ స్వాదు జలాన్ని చుట్టూ మూగిన జనానికి వారి వారి సంతృప్తి మేరకు పంచటం ఒక్క పతంజలికే తెలుసు. అమాయికంగానూ, అచ్చు సుహృద్భావంతోనూ మొదలయ్యే సాహిత్య సాంగత్యాలలో అనూహ్యంగా ఇరుక్కుపోవడమూ ఆ రుధిర ప్రవాహాలలో తాను కూడ కొట్టుకుపోవాల్సి రావటమూ అతనొక్కడికే తెలుసు. నిజానికి ఏ పార్టీ కూడా న్యాయా న్యాయాల ప్రసక్తితో మొదలూ అవదూ పూర్తీ కాదు గదా !

'పెరిగి విరిగితి విరిగి పెరిగితి కష్టసుఖముల పారమెరిగితి'నన్నారు గురజాడ వారు. పతంజలిని ఊహించుకున్నారేమో. కాని ఎన్నడూ క్రుంగలేదు కుందలేదూ ఈ పతంజలి.

* * *

ఓ కంట కరుణ ఓ కంట క్రోధం కారటం, కురవటం పతంజలి ప్రతిరచనన్నూ. ఓ రకంగా అది ఓ పిటీ ఆఫ్ పొయిట్రీ, ప్రొయిటీ ఆఫ్ పిటీన్నూ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=163**